

# సుషుప్తినుండి జాగ్రత!

రచన: "పుల్లాభట్ల"

అది వేసంగి రాతిరి. సుమారు పది కొండు గంటలయింది. వేటపాలెం నుండి పవనుఁడు వేటగానికి భీతి చెందిన లేడిపిల్లలా పారిపోయేడు. ఒక్క ఆకు కూడా కదలటంలేదు. చల్లదనం మచ్చుకి తగలటంలేదు.

ప్రజలంతా హాహా కారాలెత్తుతున్నారు. రామన్నగారు తన వీధి గుమ్మం ముందు మంచం వేసుకుని పడుకున్నారు. ఆయన శుద్ధ శ్రోత్రియుఁడు. మంచి విద్వత్తు గలవాఁడు·

ఆయన అగ్నిహోత్రం లాంటి మనిషి. అతని గుణానికి తోడు ఈ ప్రతికూల వాతావరణం ఒకటి.

అలా అయన పడుకుని ఉండి ఒక్కసారి సింహంలా అరిచేడు. అగ్ని పర్వతం బ్రద్దలయినట్లయింది.

రామిగాడు అదిరిపోయేడు. వాడి ముడతలు పడ్డ శరీరంలో సర్వాంగాలూ నిలువునా కంపించి పోయేయి.

రామిగాడు చెప్పరానివాఁడు. అంటే కొంత మందికి అవగాహన కాదేమో. మడికట్టు కున్నప్పుడు వాఁడి జాతిపేరు చాలా మంది చెప్పరు. చెప్తే మైల పడతారు. అసలు రామన్నగారు వాఁడి కులం ఊసు ఎప్పుడూ ఎత్తరు. ఎందుకంటే అతను అగ్ని హోత్రం లాంటి మనిషి.

ఇవాళ రామిగాడు లేచి "ఎవరి మొహం చూసేడో! ఏంపాపం చేసేడో! వెధవకు చచ్చినంతపని అయింది.

అప్పుడే వాఁడు ఉద్యోగం నుండి తిరిగి ఇంటికి పోతున్నాడు. వాడి ఉద్యోగం ఎవరికి తెలియనిది కాదు. వాడుఁ వేటపాలానికి నాలుగు మైళ్ళ దూరం ఉన్న పట్టణంలో పని చేస్తున్నాడు. అక్కడనుండి తిరిగి వచ్చే సరికి రోజూ రాత్రి అవుతూ ఉంటుంది.

రోజూలాగే వాఁడుఇవాళ వస్తున్నాడు. వాఁడు ఎప్పుడూ రోడ్డుకి మధ్యఁగా నడవడు. మూలఁగా కాలవ పక్క నుండి పోతాడు వాఁడికి ఇది ఒక ఆచారం. తరతరాల నుండి వాడి పెద్దలందరూ అలారోడ్డు ప్రక్కలనుంచి శరీరాలను ముకుళించుకుని నేరం చేసిన వారిలా నడిచేరు. అదే రామిగాడికి సంక్రమించింది. అది వాళ్ళ జాతి ఆచారం, ఎందుచేతనో ఉత్తమ కులాలు వారిని బహిష్టరించేయి. వారు దేవాలయాలకు కూడా పోకూడదని నిశ్చయించేయి. వారు ఆ నియమాలను ఉల్లంఘించలేదు. శిరసా వహిస్తూ వచ్చేరు.

రామిగాడు రోడ్డుకి అవతల కొసని ఉన్న కాలవలోంచి వంచోళింపుఁగా పోతున్నాడు, ఇంతలో "రామిగా!" అని పిడుగు పడ్డట్లు అరిచేడు రామన్న గారు.

రామిగాడు నిలువునా నీరై పోయేడు. అమాంతంగా అదిరిపోయేడు. వణుకుతూ "సిత్తందొరా!" అన్నాడు.

ఆయన భళ్ళు భళ్ళున బండ బూతూలు తిట్టేడు. ఏదో వాగేడు, రామిగాడి పీక తీసెస్తానన్నాడు. వాఁడి యిల్లు కాలుస్తా నన్నాడు. రామిగాడి నోట మాట పెగల్లేదు, వాఁడి శరీరం అంతా ఒక్కసారి చెమటెక్కిపోయింది. రామన్నగారి కోపాగ్ని చల్లారేక రామిగాడు కాళ్ళలో కాళ్ళు వేసుకుంటూ మెల్లిఁగా ఇంటికి జారుకున్నాడు.

రామిగాడు తలుపు ఒక్కగుద్దుతో విరుచుకుని ఇంట్లోకి దూసుకున్నాడు వాఁడిఇంటిది చెప్పలేని భయంపడింది. "ఏం! బావా! మళ్ళా సుక్కేసినారా?" అంది.

ఆ ప్రశ్నకు రామిగాడు ఏమీ సమాధానం చెప్పలేదు. ఎదవ చిన్నోడు ఎక్కడున్నాడు? చంపెయ్యాల" అన్నాడు.

అనడమేమిటి అమాంతంగా వెళ్ళి మంచంమీఁద నిద్రపోతూన్న చిన్నోడిని సిగపట్టుకు దింపి చెంప మీఁద వాయించేడు. "ఎదవా! బుగత గారబ్బాయిని ఇయాళ ముట్టేవట ఆయన నిప్పోసేరు! అంటూ రెండు గుద్దులు వాడి వీపు మీఁద గుద్దేడు "పాపం సిన్నిపంతులు గారు నీ నుంచి స్నానం మిట్ట మధ్యాన్నం చేసేరట, ఎందుకా తట్టు ఎళ్ళేవు? సెప్పు–" రామిగాడు సిన్నోణ్ని కాలితో నడుంమీఁద తన్నేడు.

చిన్నోడి శరీరం కందగడ్డలా కమిలి పోయింది. వాఁడు శరీరంలో నవ

నాడులు వాచేలాగ తండ్రిచేత దెబ్బలు తిన్నాడు. రామిగాడి భార్య సిన్నోడి ఒంటిమీఁద తట్లు చూసి ఏడ్చింది, సిన్నోడు వెక్కి వెక్కి ఏడుస్తూ అకాళ రాత్రిలో ఎప్పటికో నిద్రపోయేడు.

చిన్నోడు పదేండ్లవాఁడు. వాఁడిది ఇంకా వచ్చీరాని జ్ఞానం, అనాడు తండ్రి ఎందుకు తనని అంతలా తన్నేడో వాఁడికి అర్థంకాలేదు. బుగతగా రబ్బాయిని ముట్టుకోడం మహాపరాధం అవుతుందా? అని వాఁడు యోచించేడు. తన గూడెంలో అందర్నీ వాఁడు ముట్టు కుంటాడె! అరడుగుల పొడుగున్న రామిగాడినే అంటుకుంటాడే! అప్పుడు ఎవరూ తన్నరేం? తన ఈడు వాఁడు

చిన్నోడు వగుర్చుకుంటూ వచ్చేడు. వాఁడు రోజు కుంటూ బాబూ! బుగొత గోరూ! చిన్న బుగతగోరు నూతులో పడి పోనారు" అని చెప్పేడు.

అవార్త వినేసరికి రామన్నగారి బుర్ర గిర్రున తిరిగింది. వెంటనే "ఎక్కడరా? అన్నారు అయన.


సాలీధిలోనండి అన్నాడు సిన్నోడు. రామన్నగారి గుండె గుభేలుమంది. తన కొడుకు సాలివీధికి ఎందుకు వెళ్ళేడో అతనికి అర్థంకాలేదు. ఆయన "పద! మనం వెళ్దాం" అంటూ చిన్నోడి చెయ్యి పట్టుకుని జట్కాలోకి వాఁడిని ఎత్తేరు. జట్కాబండి పరువెత్తింది.

దొరా! సిన్నోడు నాతువచ్చి చెప్పక పోతే సిన్నిబుగత సచ్చి ఉండేవారు! అని విన్నవించుకున్నాడు.

రామన్నగారు గబగబవచ్చి కొడుకుని అదిమి కౌగలించుకున్నారు.

అమాయకమైన సిన్నోడి మొహంలో, కళ్ళలో-ప్రభవించిన ఒక వింత కాంతి అతణ్ణి పరవశం చేసింది. అతను తన కొడుకును క్రిందకు దించి గబగబా వెళ్ళి సిన్నోడిని ఎత్తుకుని గట్టిఁగా గుండెలకు హత్తుకున్నాడు. చిన్నోడూ అంటూ వాఁడి బుగ్గలను ముద్దాడేరు

సూర్యకిరణం మంచి ప్రదేశాల్లోనూ చెడ్డ ప్రదేశాల్లోనూ ఒకేలాగ ప్రసరిస్తుంది



బుగతగా రబ్బాయి, అతన్ని ముట్టు కున్నంత మాత్రంలో అయ్యా ఎందుకు అంతలో కొట్టేను ఏమిటో చిన్నోడు ఆలోచించేడు.

ఏమైనా అనాఁటి నుండి బుగతగా రబ్బాయికి మైలుదూరంలో ఉంటూ వచ్చేడు చిన్నోడు.

ఒకనాఁడు "బాబూ! బుగతగోరూ! అంటూ గోలచేస్తూ చిన్నోడు పరువెత్తు కుని వచ్చేడు. వాఁడి పిలుపు ఆకాశా నికి అంటుకున్నట్లయింది. బుగతగారు జట్కాబండిలో "జా" మని ఎక్కడికో వెళ్తూ వాఁడి పిలుపు విన్నారు. ఆయన జట్కాను వెంటనే ఆపించేరు.

ఆసమయంలో చిన్నోడు చాలా భయపడ్డాడు. ఒద్దండి బుగతగారూ! మీ ఇంటి కుక్కను అంటినా మానాన్న చంపెస్తా నన్నాడండి అని వాఁడు గింజుకు ఏడ్చేడు. రామన్నగారు బాధ లేదని వాఁడికి ధైర్యం చెప్పేరు.

వారిద్దరూ సాలివీధికి వెళ్ళేరు. అప్పటికి రామిగాడు చిన్న బుగతని నూతులోంచి తీసి కడుపు తొక్కి గడ్డి మంటతో కాచేడు అప్పడే చిన్నబుగతకి తెలివి వచ్చింది.

రామన్నగారు రాఁగానే లేచి రామి గారు రెండు చేతులూ జోడించేడు.

ఉత్కృష్ట గుణాలు కూడా కులవైష మ్యాలును, అన్వేషించకుండా అంకు రిస్తూ ఉంటాయి.

మానవాళి అనంత సృష్టిలో అజ్ఞాన మనే నిశిలో నిద్రిస్తుంది. సూర్యకిరణం సోకఁగానే తెలివి తెచ్చుకుని వెలుఁగు బాటలో స్వేచ్ఛగా విహరిస్తుంది.

★